


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 20 జూలై 2025 పేజీలు 13


## మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని,మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 126 - జగద్గిరి గుట్ట డివిజన్ బీహార్ గల్లీ - సీసల బస్తి ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పెరుగుతున్న జనాభాకు అనుగు ణంగా కాలనీలలో మౌలిక వసతు లను కల్పించడం ప్రజా ప్రతినిధు లుగా మా బాధ్యత అని అన్నారు. గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా

మిగతా 2లో

## భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రధాన రహదారిపై వరదలా వర్షం నీరు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శనివారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షంతో జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో రోడ్ల వెంబడి వర్షం నీరు వరదలా ప్రవహించింది. కార్యలయం సమీపంలోని పలు ప్రాంతాలతో పాటు విషాల్ మార్ట్ వద్ద ప్రధాన రహదారిపై భారీగా వర్షం నీరు నిలిచిపోయింది. రోడ్లు ఆధ్వానంగా మారాయి. వర్షం తగ్గినప్పటికి రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారు. సంతోష్నగర్, పాపాయ్యనగర్, శాంతినగర్, ఆనంద్నగర్ కాలనీ, న్యూవెంకటేశ్వకాలనీలోని రోడ్లపై పెద్ద ఎత్తున వరద నీరు వరదలా ప్రవహించింది. దీంతో స్థానికులు అవస్థలు పడ్డారు. బయటకు రావాలంటేనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లలోకి నీరు చేరింది. దీంతో గృహ యజమానులు నీటిని బయటకు తోడుకుంటూ అవస్తలు పడ్డారు. వర్షాలు త గ్గిన తర్వాత అధికారులు తక్షణమే లోతట్టుప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా మరమ్మత్తులు చేయించాలని స్థానికులు కోరతున్నారు.

## మల్కాజిగిరిలో...

## దాడుల సంస్కృతి మంచి పద్దతి కాదు

- తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ చెడగొట్టొద్దు
- దాడులకు తెగబడితే తరమికొడతాం
- క్షతగాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇటీవల అల్వాల్ లో బోనాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకుల మధ్య జరిగిన ఘర్షణలో గాయాలపాలైన మల్కాజి గిరికి చెందిన బీఆర్ఎస్ నాయకులను శని వారం ఆ పార్టీకి చెందిన ప్రముఖులు పరా మర్శించారు. మాజీమంత్రులు ఎమ్మెల్యేలు తల సాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, మధుసూదనాచారి, ముఠాగోపాల్, గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కాలేరు వెంకటేష్ తదితరు లు బాధితులను పరామర్శించారు. బాధితు లైన గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ భర్త మేకల రాముయాదవ్, జేఏసీ వెంకన్న,బీఆర్ఎస్ మండలి చిన్నాయాదవ్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ ల నివాసాలకు వెళ్ళి పరా మర్శించారు. దాడి జరిగిన అనంతరం, బాధితులకు మద్దతుగా నిలిచి కారకులైన వారిని నిలదీసిన మల్కాజిగిరికి చెందిన సంఘసేవకుడు మండలి రాథాకృష్ణా యాద వ్ నివాసానికి వెళ్ళి ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రు లు ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోట ములు సహజమని, గత ఎన్నికల్లో మల్కాజి గిరి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆదరించి ఎమ్మెల్యేగా భారీ

మిగతా 2లో

## రోడ్డుపై వాహనాలు నిలిపితే చలాన్లు తప్పవు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః రోడ్డుపై వాహనాలు నిలిపితే చలాన్లు తప్పవని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ హెచ్చరించారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న రోడ్డు గుండా కాలనీలోకి వెళ్లాలంటే వాహనాల పార్కింగ్తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శనివారం కాలనీవాసులు సీఐ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. తానే స్వయంగా వచ్చి అక్కడ వాహనాలను తీసివేయించారు. కాలనీలోకి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఇకపై ఇక్కడ వాహనాల పార్కింగ్ చేస్తే చలాన్లు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో... దాడుల సంస్కృతి మంచి పద్ధతి కాదు





**మొదటి పేజీ తరువాయి :**మెజారిటీతో గెలిపించుకున్నారని తెలిపారు. అది మనస్సులో పెట్టుకుని, పార్టీ మారి తన వెంట రాలేదని బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం, చేయించడం గర్హనీయ మన్నారు. బీఆర్ఎస్ నాయకుల మీద దాడులు చేసి, చంపేసే ప్రయత్నం చేస్తామంటే ఊరు కునే సమస్య లేదని స్పష్టం చేశారు. కొట్లాట నే పరిష్కారమంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు దానికి కూడా ఎప్పుడూ సిద్ధం గానే ఉన్నారని తెలిపారు. హైదరాబాద్ లో ఇలాంటి సంఘటనలు జరగటం వల్ల తెలం గాణ రాష్ట్రానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ పోయి చెడ్డ పేరు వస్తుందని, తద్వారా నగరానికి పెట్టుబ డులు రావని వారు ఆందోళన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగిరి లో నివసించే పేద మధ్యతరగతి ప్రజలపై మైనంపల్లి హన్మంత రావు, ఆయన కుమా రుడు రోహిత్ ఇద్దరూ కలిసి రౌడీయిజం చెలాయిస్తున్నారని, ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అని ప్రశ్నించారు. పబ్లిక్ గా ఇంత గుండాయిజం చేస్తున్నా కూడా పోలీసులు చోద్యం చూస్తున్నారని, దెబ్బలు తిన్న బిఆర్ఎస్ కార్యకర్తల పైనే కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనచారి మాట్లాడు తూ బోనాల చెక్ ల పంపిణీ కార్య క్రమానికి వెళితే, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులపై దాడి చేయడం పిరికి పందల చర్య అన్నారు. ఇలాగే దాడులు చేస్తే ఉంటే మేము చూస్తూ ఊరుకోం. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదన్నారు. దాడులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. పోలీసులు, అధికార పార్టీకి కొమ్ము కాస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడు తున్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే గుర్తు పెట్టు కోవాలని హెచ్చరించారు. ఎమ్మె ల్సీ శ్రవణ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగ రంలో రౌడీయిజానికి అడ్డూ అదుపు లేదు. మరో నయాం లాగ మైనంపల్లి వ్యవహరిస్తు న్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను, పోలీసులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అసలు డీజీపీ ఏం చేస్తున్నారు.. ఇది రౌడీల పాలన..? ప్రజా పాలన..? దాడులు జరు గుతుంటే, పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నా రు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ సర్వనాశనం అయింది. కేసీఆర్, కేటీఆర్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మైనంపల్లి మల్కాజిగిరి లో గుండా రాజకీయం చేస్తున్నారు. మాజీ మంత్రి గంగు ల కమలాకర్ మాట్లాడుతూ..బీసీలపై దాడు లను సహించం.బీసీలు తిరగబడితే తట్టుకో లేరన్నారు. మా నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా దాడులు చేస్తే, చూస్తూ ఊరుకోం.. తీవ్రపరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి :**తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విటల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖాయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మీ నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహా రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**




హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం కురిసిన భారీ వర్షం కారణంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ముంపు ప్రాంతాలలో కలిగే సమస్యలను ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాల్లో పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వర్షాల వల్ల ఎటువంటి సమస్యలు ఎదురైన మా దృష్టికి తీసుకురావలని వాతావరణ శాఖ సూచనల మేరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకు రావద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్యలు ఎదురైనా, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయానికి గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులు, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడాలని, ప్రజలు అభద్రత కు లోను కాకుండా ధైర్యంగా ఉండాలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండాలని తప్పని పరిస్థితుల్లో వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది. కల్గకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.

## మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకుడు రాజు వస్తాద్



అబిడ్స్‌జోన్,మేజర్‌న్యూస్ః మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ సెల్ రాష్ట్ర మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన శ్రీదర్బార్ మైసమ్మ అమ్మవారు,శ్రీమహంకాళి అమ్మవారితోపాటు మరో మూడు అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేకంగా మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ బోనాల సమర్పణ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, అట్లూరి లక్ష్మణ్‌కుమార్,చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య,ప్రముఖ సంఘ సేవకుడు ఇబ్రహీంబాగ్ రాజు వస్తాద్‌లు విచ్చేసినందుకు మిత్ర కృష్ణ ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాద్‌కూడ,అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలంటూ ప్రత్యేకంగా ముఖ్య అతిథులందరికి ఆహ్వాన పత్రాన్ని అందజేసినందుకు, తమ ఆహ్వానాన్ని స్వీకరించి, అమ్మవారి బోనాల సమర్పణ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు, కార్వాన్‌లోని ఐదు అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలను సమర్పించడంలో ఎంతో శ్రమించిన మిత్ర కృష్ణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాజు వస్తాద్ చెప్పారు.

# గురు పరంపరను కొనసాగించాలి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : గురు పరంపరను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సారంగీ మ్యూజిక్ అకాడమీఆధ్వర్యంలో గురుపూజా మహోత్సవం రవీంద్రభారతిలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువులను సన్మానించుకోవడం మంచి సంప్రదాయమని తెలిపారు. ప్రతి మనిషి సన్మార్గంలో నడవడానికి గురువు ఎంతో అవసరమన్నారు. సనాతన సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా కంచి కామకోటి కామాక్షి పీఠం ఆస్థాన విద్వాంసులు, సంగీత గురువులు పారుపల్లి సత్యనారాయణ, ప్రముఖ శాస్త్రీయ విద్వాంసులు మంథా శ్రీనివాస్, ఎవిఆర్ సంగీత గురువులు అరవపల్లి శ్రీదేవి, ప్రముఖ గాయని వేదాల శశికళ స్వామి, ప్రముఖ నాట్య గురువు ఎస్.టి.పి లక్ష్మీస్వరూప , వయోలిన్ కళాకారులు, కల్యనూర్ శ్రీనివాసాచార్య , జోగావజల ఉత్తేజ్ కుమార్ కు గురు సత్కారాలు చేశారు. యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, కుసుమ కమలారత్నం మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు లయన్ కుసుమ భోగరాజు, జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుడిబండి వెంకటరెడ్డి, ప్రముఖ గాయని సురేఖామూర్తి పాల్గొన్నారు. సారంగీ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు కె. సుప్రియా చక్రవర్తి సమన్వయం చేశారు. అనంతరంసారంగీ మ్యూజిక్ అకాడమీ చిన్నారులచే ప్రదర్శించిన పలు నృత్య సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



కొండాపూర్, మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా డ్రైనేజీ లైన్ ఏర్పాటుతోపాటు కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ దీపాలు, 3 ఫేస్ కరెంట్ సమస్యలను వివరించారు, వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పాశం రాజు యాదవ్, రాజు, యాదయ్య, కృష్ణ, అజీమ్, సురేష్, ముబీన్, వినోద్, వినయ్, అజామ్, అజ్జు, సాయి, రాజు, చైతన్య, చిన్న బాబు, టీం అబోడ్ అపార్ట్మెంట్ కమిటీ మెంబర్స్, ఎస్ జి టవర్స్ కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనస్థలిపురంలో మహంకాళీ అమ్మ వారి బోనాల ఉత్సవం

సాయంత్రం అంజన్‌కుమార్‌గౌడ్ స్వగృహం నుండి పలహారపు బండి ఊరేగింపు వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం కాంప్లెక్స్‌లో ఉన్న శ్రీ మహంకాళీ దేవాలయం అమ్మ వారి బోనాల ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని అమ్మ వారికి నైవేద్యం సమర్పణ ఉంటుందన్నారు. సాయంత్రం తమ స్వగృహం నుండి పలహారపు బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని అంజన్‌కుమార్ తెలిపారు.

# ఏఐలో ఉదయిస్తున్న ధోరణులపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :స్టాన్లీ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐలో ఉదయిస్తున్న ధోరణులు అనే అంశంపై వన్ వీక్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి ) శనివారం వైభవంగా ప్రారంభమైంది. అబిడ్స్ కళాశాలలో జూలై 19, 26 మరియు ఆగస్ట్ 2, 16, 17 తేదీలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇది కృత్రిమ మేధస్సు (ఏ ఐ) లో ప్రాథమికంగా మరియు ఆధునికంగా ఉన్న జ్ఞానాన్ని అధ్యాపకులలో పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కె. కృష్ణారావు (సెక్రటరీ %డ% కారెస్పాండెంట్), ప్రొఫెసర్ బి.ఎల్. రాజు (ప్రిన్సిపాల్), ప్రొఫెసర్ ఎ. వినయబాబు (డీన్ ఆఫ్ అకడెమిక్స్), ప్రొఫెసర్ సత్య ప్రసాద్ లంక (డి ఐ పి ఏ), డాక్టర్ వై.వి.ఎస్. సాయిప్రగతి (డైరెక్టర్ ఆఫ్ అకడెమిక్స్) హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో డాక్టర్ బి.వి. రమణమూర్తి (వైస్ ప్రిన్సిపల్), ప్రొఫెసర్ ఆర్. మదనమోహన్ (సీస్ ఈ హెడ్), డాక్టర్ పి.ఆర్. అనిషా (ఏ సీఎం స్పాన్సర్), డాక్టర్ పొట్టు నారాయణ లు పాల్గొన్నారు. ప్రాధాన్య వక్తగా డాక్టర్ మనోజ్ ఏ. పాటిల్ (హెడ్ ఆఫ్ ఏ ఐ, పర్స్యూ సర్వీసెస్) సాంకేతిక మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఆయన మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాంప్ట్ ఎంజినీరింగ్‌లలో విశేష అనుభవాన్ని కలిగి ఉండి, సిద్ధాంతాలతో పాటు అనువర్తిత అంశాలపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించనున్నారు.ప్రారంభోత్సవ ప్రసంగంలో డాక్టర్ పాటిల్ గారు, ఏఐ రంగం పరిశ్రమలతో పాటు విద్యా రంగాన్ని కూడా పునర్నిర్మిస్తోంది అని పేర్కొన్నారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో అధ్యాపకులకు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన ఉండడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే ప్రాంప్ట్ ఎంజినీరింగ్ వంటి కొత్త ధోరణులపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కోఆర్డినేటర్లుగా డాక్టర్ సి. కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీమతి సుమయ్యా అఫ్రీన్, డాక్టర్ శివానీ యడావ్‌బీ కో–కోఆర్డినేటర్లుగా శ్రీమతి మోనికా సింగ్, శ్రీమతి మాధవి దీపాల గార్లు కీలక పాత్ర పోషిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి : మైనంపల్లి హన్మంతరావు

## ఉజ్జయిని మహంకాళీ దేవాలయంలో 'మైనంపల్లి' ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉజ్జయిని మహంకాళీ అమ్మ వారి ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు. శనివారం ఆయన మల్కాజిగిరి పోలీసు స్టేషన్ సమీపంలోని చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళీ దేవాలయాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. ఆదివారం మల్కాజిగిరిలో బోనాల పండుగ జరగనున్న సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరిలో రెండు రోజుల పాటు ప్రజలు బోనాల ఉత్స వాలను ఘనంగా జరుపుకోవాలని కోరుతూ ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు భక్తులకు ముందస్తుగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జీ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని, సీనియర్ నాయకులు బి కే శ్రీనివాస్, చంద్రశేఖర్, గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, నోరి సత్యమూర్తి, పోతుల వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, మహేందర్ గౌడ్, నాగేష్ గౌడ్, వెంకటేశ్వర్ రావు, బ్రహ్మయ్య, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ భూములు అమ్మకాలపై భక్తులు ఆగ్రహం

## వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానిక వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కెపిహెచ్బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెపిహెచ్బి కాలనీలో కనిపించిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కెపిహెచ్బి కాలనీ నందుగల జేఎన్టీయూ విశ్వ విద్యాలయంలో శనివారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ రెక్టర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఇటువంటి కార్యక్రమాలు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరగటం ఎంతో సంతోషించదగిన పరిణామం అని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో అనేకమంది జేఎన్టీయూ విద్యార్థిని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రమణారెడ్డి చైర్మన్ గా వ్యవహరించగా, ప్రముఖ ఆసుపత్రులు యశోద, ప్రతిమ, స్టార్, మమత, లయన్స్ క్లబ్ సంస్థల ప్రతినిధులు, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# జెఎన్టీయూ అధికారులు అవినీతిపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రీసెర్చ్ స్కాలర్స్ క్వార్టర్స్ లో అక్రమంగా ఉంటున్నవారిని వెంటనే ఖాళీ చేయించాలని, క్వార్టర్స్ లో ఉండటానికి అనుమతిచ్చిన శ్రీనివాసులు, విశ్వవిద్యాలయంలో అశాంతి సృష్టిస్తున్న రవీంద్రరెడ్డి లను పదవుల నుండి తొలగించి విశ్వవిద్యాలయాన్ని రక్షించాలని విద్యార్థి సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, వైస్ చాన్సలర్ కు ఫిర్యాదు చేసాయి, ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు, అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ రవీంద్రరెడ్డి లు కొంతమంది బయటి వ్యక్తులు, పీహెచ్‌డీ పూర్తయ్యి కూడా క్యాంపస్‌లో అక్రమంగా నివసించే వారిని ప్రోత్సహిస్తూ, అవినీతి బయటకు రాకుండా అడ్డుకుంటున్నారని, గతకొన్ని రోజులుగా నిరసనలు ఉన్నప్పటికీ డబ్బు, ప్రలోభాలతో ప్రభుత్వ పెద్దలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, నిజం ఉంటే న్యాయ విచారణకు సిద్ధంగా ఉండాలని, వెంటనే అక్రమంగా ఉండే వారిని ఖాళీ చేయించి అవసరమైన రీసెర్చ్ స్కాలర్స్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఇవ్వాలని, సనగ శ్రీనివాసులు, రవీంద్రరెడ్డి ల పై సమగ్రంగా విచారణకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి, అవినీతి నిరూపితమైతే సర్వీసులో అవకాశం లేకుండా చేసి సంపాదించిన మొత్తం ప్రభుత్వమే రికవరీ చేసుకోవాలని డిమాండ్ చేస్తూ, అవినీతి వల్ల విశ్వవిద్యాలయ ప్రతిష్ట దెబ్బతిని విద్యార్థుల భవిష్యత్తు దుర్గతికి గురవుతుందంటూ తక్షణమే సమస్యలు పరిష్కరించి విశ్వసనీయతను, విద్యా నాణ్యతను కాపాడాలని కోరారు.

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసిన శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, శ్రీ కృష్ణా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు నర్సింహులు, కోశాధికారి చంద్ర శేఖర్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి, బి.కురుమూర్తి, ఎన్.నరేందర్ నాయుడు, పి.నందు, బి.చంద్రశేఖర్, కార్యనిర్వహక కార్యదర్శి వెంకటేశం, శేఖర్, శ్రీహరి గౌడ్, ప్రభాకర్, సుబ్రమణ్యం, ఆంజనేయులు, రాజు రెడ్డి, రాధాకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు



చందానగర్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు ని తర్నాకలోని వారి నివాసంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్.రామచందర్ రావు అన్న నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరింతగా బలోపేతం , రానున్న ప్రతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి , బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తారని అని అన్నారు. కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , బీజేపీ నాయకులు బాలరాజు , రాజు మరియు ఇతరులు పాల్గొన్నారు..

## ఆగస్టు 10న గచ్చిబౌలి స్టేడియంలో క్యూర్ ఎస్ఎంఏ ఇండియా 'రన్ ఫర్ ఎస్ఎంఎ - 2025

- 3వ ఎడిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ
- జాయింట్ కమిషనర్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా SMA (స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ) ప్రభావిత కుటుంబాలకు మద్దతు అందించే ఉద్దేశంతో తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నడుస్తున్న సేవా సంస్థ, Cure SMA ఇండియా, 'రన్ ఫర్ SMA – 2025' మూడవ ఎడిషన్ ఆగస్టు 10వ తేదీ (ఆదివారం) హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ IPS, SMA అవగాహన కల్పనలో భాగంగా ఈ కార్యక్రమానికి మద్దతునిస్తూ, ఆయన ఈ సందర్భంగా రన్ ఫర్ SMA అధికారిక పోస్టర్‌ను శనివారం నాడు గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధారామా దేవి (సీనియర్ జనెటికిస్ట్, రెయిన్బో హాస్పిటల్), డాక్టర్ గిరిరాజ్ చందక్ (మాజీ చీఫ్ సైంటిస్ట్, CSIR-CCMB), నవేద్ ఆలమ్ ఖాన్ (సీఈవో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్), Cure SMA ఇండియా ట్రస్టీలు శ్రీలక్ష్మి, అర్చన ఇతర ప్రతినిధులు ఉన్నారు. Cure SMA ఇండియా సహ వ్యవస్థాపకురాలు ట్రస్టీ శ్రీలక్ష్మి నలం మాట్లాడుతూ Cure SMA ఇండియా ఆధ్వర్యంలో జరగబోయే 'రన్ ఫర్ SMA - 2025' ఆగస్టు నెలలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే SMA అవగాహన మాసం (Global SMA Awareness Month) లో భాగంగా జరుగుతుందని, ఈ పరుగులో 21కె, 10కె, 5కె టైమ్డ్, అలాగే 5కె నాన్ టైమ్డ్ వర్గాల్లో పోటీలు ఉంటాయన్నారు. రన్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి టీషర్ట్, మెడల్, సర్టిఫికేట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, కార్పొరేట్ ఉద్యోగులు, వైద్య నిపుణులు, %ూహీూ% బాధిత కుటుంబాలు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున పాలుపంచుకుంటున్నారని, చెప్పారు. అరుదైన, జన్యుపరమైన వ్యాధి, Spinal Muscular Atrophy (SMA) పై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా సంస్థ పని చేస్తుందని వివరించారు. ఈ వ్యాధి చిన్నారుల కండర శక్తిని, కదలిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని, తగిన చికిత్స లేకపోతే శ్వాస సంబంధిత సమస్యల ద్వారా ప్రాణాపాయం తలెత్తే ప్రమాదం తలెత్తుందన్నారు. భారత్‌లో రేర్ డిసీజ్‌ల బాధిత కుటుంబాల కోసం స్థిరమైన మద్దతు వ్యవస్థను ఏర్పరచేందుకు వైద్య నిపుణులు, పరిశోధనా సంస్థలు, కార్పొరేట్లు, ప్రభుత్వ రంగాల మధ్య సమన్వయం అవసరమని ఆమె పేర్కొన్నారు. చికిత్సలు అందుబాటులోకి వచ్చినా, ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో జన్యు పరీక్షల ద్వారా ముందస్తు నివారణ అత్యంత అవసరం అని Cure SMA ప్రతినిధులు పేర్కొంటున్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి....లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి

### ప్రజలకు ఇబ్బందులు రాకుండ చూడాలి అధికారులకు,సిబ్బందికి ఎమ్మెల్యే గాంధీ ఆదేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నగర జీవనం స్తంభించింది. వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పర్యటించారు. శనివారం ఎమ్మెల్యే గాంధీ లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అయితే సిబ్బందిని నియమించారు. వర్షాలకు రోడ్లపై ఎక్కడ నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల వలన ప్రమాదాలు,ప్రాణ నష్టం జరగకుండా నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదకార మ్యాన్ హోల్స్, నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ ప్రశాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు

## కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆషాడ మాసం బోనాల పండుగ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉండాలని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా శనివారం కార్పొరేటర్ గన్ ఫౌండ్రి డివిజన్ లో వివిధ ఆలయాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాల వద్ద ట్రీ కటింగ్, డ్రైనేజ్ పనులు, ప్యాచ్ వర్క్ లు, క్లీనింగ్, సానిటేషన్,రోడ్డు పనులు, ఎల్ఈడి లైట్లు, మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాల వద్ద అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగింది. బొగ్గులకుంట, కందస్వామి లైన్ మరియు రాంకోఠి ఆలయాల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేక్, జ్ఞానేశ్వర్, శీను, మౌనిక, విజయ్ సింగ్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, వేణు,ఆలయ కమిటీ మెంబర్లు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ ప్రజా సంక్షేమానికై ఎల్లవేళలా కృషిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## వర్షాకాలం వచ్చింది! జాగ్రత్తలే రక్షణ కవచం!

### డాక్టర్ సందీప్ రెడ్డి కొప్పుల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి కుటుంబం తెలుసుకోవాల్సిన విషయాలువేడి వేసవి తరువాత వర్షాలు రాగా మనందరికీ తలనొప్పులు తగ్గినట్టే అనిపిస్తుంది. కానీ ఈ చల్లదనం వెనుక కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలు కూడా దాగివుంటాయని ,డాక్టర్ సందీప్ రెడ్డి కొప్పుల వెల్లడించారు. "డెంగ్యూ అంటే జ్వరం మాత్రమే కాదు %–% అది ప్రమాదకరంగా మారే అవకాశం కూడా ఉంది. ప్లేట్లెట్ల స్థాయి గమనించడం, **నీళ్లు తాగటం, చాలా ముఖ్యం."** వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే, అవగాహన, జాగ్రత్త, సమయానికి వైద్య సలహా ఇవే మనకు రక్షణ కవచం. వర్షాకాలం వస్తుందంటే నే వైరల్ ఫీవర్లు, నీటిమూలంగా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జబ్బులు పెరిగిపోతాయి .అయితే కొంత అవగాహనతో, చిన్నచిన్న జాగ్రత్తల తో చాలా సమస్యలను ముందుగానే అడ్డుకోవ చ్చు. **ఫీవర్లు వర్షాకాలంలోనే ఎందుకు వస్తాయి?** వర్షాకాలం లో తేమ(తడి) ఎక్కువగా ఉంటుంది. దోమలు ఎక్కువగా పెరుగుతాయి. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటివి సాధారణంగా చూస్తూ ఉంటాం. కొందరు జ్వరం వచ్చినా ఇంట్లోనే మందులు వేసుకుంటూ వేచి చూస్తారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. జ్వరం రెండు రోజులకు మించినపుడు, 101 డిగ్రీల కన్నా ఎక్కువగా ఉంటే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి.

**జ్వరాల లక్షణాలని ఎలా గుర్తించాలి?** జ్వరం ఎలా వస్తోంది? ఎప్పుడెప్పుడూ వేడి పెరుగుతోంది? ఇలాంటివి దాని మూలాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. ఉదాహరణకి: సాయంత్రమయ్యేసరికి జ్వరం పెరగడం, వణకటం ,చెమటలు వస్తుంటే మలేరియా కావొచ్చు తీవ్రమైన వొళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, తలనొప్పి ఉంటే డెంగ్యూ కావొచ్చని గుర్తుంచుకో వాలి గొంతు నొప్పి, దగ్గు, జలుబు వస్తుంటే సీజనల్ వైరల్ ఫీవర్ కావొచ్చు టైఫాయిడ్ అయితే జ్వరం, కడుపులో అసౌకర్యం, అలసట వంటివి కనిపిస్తాయి ఇవి అనుమానాలు మాత్రమే. ఖచ్చితంగా తెలుసుకోవాలంటే ఒక బ్లడ్ టెస్ట్ **చేయించుకోవడం చాలా అవసరం.** ఎప్పుడు డాక్టర్‌ని కలవాలి?: జ్వరం రెండు రోజులకు మించినపుడు, దగ్గు, వాంతులు, విరోచనలు ఎక్కువగా (రోజుకి 10–15 సార్లు) ఉన్నపుడు, నోరు ఎండిపోవడం, మూత్ర విసర్జన తగ్గిపోవడం వంటి డీహైడ్రేషన్ లక్షణాలున్నపుడు వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి.

ఇంటి నుంచే జాగ్రత్తలు మోదలవ్వాలి ఇంటి నుంచే జాగ్రత్తలు మొదలవ్వాలి. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారికి ఫ్లూ టీకాతో పాటు న్యూమోనియా టీకాలు కూడా వేయించాలి. దోమలు కుట్టకుండా రిపెలెంట్లు ఉపయోగించాలి, దోమ తెరల్లో నిద్రించాలి. నిల్వ నీరు ఉండే ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలి. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడటం అవసరం. బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలి. జాగ్రత్తలే రోగాలను దూరంగా ఉంచే శక్తివంతమైన ఆయుధం. ఓవర్–ద–కౌంటర్ మందులు వద్దుఇంట్లోనే ఏదో ఒక టాబ్లెట్ వేసుకుని ఉండిపోవటం ప్రమాదకరం. డాక్టర్ సలహా లేకుండా యాంటిబయాటిక్స్ వాడటం వల్ల రోగనిరోధక శక్తిపై ప్రభావం పడుతుంది. జ్వరం దేనివల్ల వస్తుందో అర్థం చేసుకుని, దానికి తగ్గదైన చికిత్స అవసరం. డెంగ్యూ, మలేరియా – రెండూ దోమల వల్లే, కానీ తేడా ఉంది: మలేరియా రాత్రివేళ కాటేసే అనోఫిలీస్ దోమ వల్ల వస్తుంది. డెంగ్యూ మాత్రం పగటి పూట కాటేసే ఏడిస్ దోమ వల్ల వస్తుంది. డెంగ్యూలో ప్లేట్లెట్ కౌంట్ తగ్గిపోవచ్చు. ఇది గమనించకుండా వదిలేస్తే పరిస్థితి విషమించవచ్చు.

# సుందర్‌గార్డెన్‌లో సందర్శకులను ఆకట్టుకుంటున్న ఉత్పత్తులు

### ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు - వస్తువులు

### ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ - హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాణ్యత, నమ్మకంతో కూడిన వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తులకు పెట్టింది పేరుగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వినియోగదారుల మన్ననలు పొందుతుంది. దేశంలోని పేరెన్నికగల్లిన నాణ్యమైన చేనేత వస్త్రాలు, అందమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను సేకరించి వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందించి కస్టమర్ల ఆదరణ చూరగొంటుంది ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా తమ కస్టమర్లకు అత్యాధునిక, నాణ్యత కల్గిన వస్త్రాలు, వస్తువులు అందించే ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఇపుడు మణికండ లోని సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తమ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ప్రారంభించిన కొద్దిరోజుల్లోనే మేళా వినియోగదారుల తో సందడిగా మారింది. విశేషంగా హాజరవుతున్న కస్టమర్లు తమకు ఇష్టమైన నాణ్యమైన చేనేత వస్త్రాలు, ఇతర ఉత్పత్తులను పరిశీలించి తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేస్తు సందడి చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా చేతి వృత్తుల వారు తయారు చేసిన బట్టలు, గృహోపకరణాలు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో ముఖ్యంగా మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్‌ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్



జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇతర వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నెలువైన నాణ్యమైన చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు పని కల్పించాలని వారు కోరారు. అందానికి, దర్పానికి చేనేత వస్త్రాలు పెట్టింది పేరని వారు పేర్కొన్నారు.

## వరద నీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణ పనులను శనివారం స్థానిక కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనులను చేపట్టడం జరుగుతుందని, త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూ చించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీవాసులు రామకృష్ణ వర్మ, శ్రీనివాస్, సుధాకరరెడ్డి,నవీన్, శివ, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ కాలనీలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం కాలనీ వాసులది, భక్తులది దూప, దీప, నైవేద్యాలు తామే నిర్వహిస్తున్నాం

- బోనాల చెక్కుల కోసమే పటేల్ నగర్ వాసులు ఆలయం మాదంటు రాద్ధాంతం
- విచారణ చేసి తమకు న్యాయం చేయాలంటు ఎండోమెంట్ కమీషనర్‌కు ఆఫీసర్స్ కాలనీ వాసుల వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం తమ కాలనీ సర్వే నెంబర్ 68లో ఉందని, దానిని తమ కాలనీ వాసులమంతా అభివృద్ధి చేసుకొని నిత్యం పూజలు చేస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. నిత్యం దూప, దీప, నైవేద్యాలతో ఆలయంలో తాము పూజలు చేసుకుంటున్నామని కొంత మంది పటేల్‌నగర్ బస్తీ వాసులు కేవలం బోనాల చెక్కుల కోసం ఆలయం తమదంటు రాద్ధాంతం చేస్తున్నారని ఇది తగదని కాలనీ వాసులు పేర్కొన్నారు. తమ కాలనీలో ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి తాము ఆఫీసర్స్ కాలనీ వాసులం దరఖాస్తు చేసుకోగా అది గతంలో పోచమ్మ దేవాలయం పేరు మీద రిజిస్ట్రర్ ఉన్నందున రిజెక్ట్ అయిందని 2023 నుంచి కేసు పెండింగ్‌లో ఉందని కాలనీ వాసులు తెలిపారు. తమ కాలనీలోఉన్న అమ్మ



వారి ఆలయాన్ని తామే అన్ని విధాలుగా నిత్యం పూజలు చేస్తు ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని కేవలం బోనాల చెక్కుల కోసమే పటేల్‌నగర్ బస్తీ వాసులు ఆలయం తమదంటు రాద్ధాంతం చేయడం సబబు కాదని ఈ విషయంపై పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని ఆఫీసర్స్ కాలనీ వాసులు, భక్తులు ఎండోమెంట్ శాఖను కోరారు. ఈ మేరకు కాలనీ వాసులు శనివారం ఎండోమెంట్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం కమిటి కోశాధికారి బాలాజీ, సభ్యులు రామ్మోహన్ నాయుడు, కాలనీ వాసులు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం కొంపల్లి మున్సిపల్ నూతన అధ్యక్షులుగా ఎర్రోళ్ల లక్ష్మణ్



కొంపల్లి మేజర్ న్యూస్ : అంబేద్కర్ యువజన సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ కొంపల్లి మున్సిపల్ నూతన అధ్యక్షులుగా ఎర్రోళ్ల లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని శనివారం ఎర్రోళ్ల లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సంఘం కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్రోళ్ల లక్ష్మణ్ కు అభినందనలు తెలిపారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

# హయత్ నగర్‌లో భారీ వర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్లో పరిధిలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులపై మీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## బల్దియా కార్వాన్ సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.గా బాలనందన స్వామి పదవి బాధ్యతల స్వీకరణ





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బల్దియా కార్వాన్ సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.గా బాలానందన స్వామి శనివారం తన కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏ.సి.పి. బాలనందన స్వామి, ఇంతకుముందు బల్దియా ఖైరతాబాద్ జోన్ ట్రాఫిక్,రోడ్ వైండింగ్,కుడాలోను ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ,ఇటీవల బల్దియా కమీషనర్ చేసిన బదిలీల ప్రక్రియలో భాగంగా కార్వాన్ సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి.గా బాలనందన స్వామి బదిలీపై వచ్చి,పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఏ.సి.పి. బాలనందన స్వామి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు,అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని,ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా బల్దియానుంచి అనుమతులు తీసుకుని, భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన ఏ.సి.పి. బాలనందన స్వామిని,ప్రత్యేకంగా సర్కిల్-13 సెక్షన్ ఆఫీసర్లు ప్రభావతి, ప్రకాష్‌తోపాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రత్యేకంగా నూతన ఏ.సి.పి.బాలనందన స్వామికి పుష్పగుచ్ఛం అందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టుల వెన్నంటే ఉంటాం

### : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల వెన్నంటే ఉంటామని ప్రజల మధ్య వారధి పాత్రికేయులేనని, ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు సర్కారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ వాసులు విలేకరి నర్సింగ్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారి నివాసంలో పరామర్శించారు. నర్సింగ్ కు ఆండగ ఉంటానని భరోసా నిచ్చారు. ఈ పరామర్శలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు నాని, జయకృష్ణ, మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషా రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అశోక బిజినెస్ స్కూల్లో కొత్త బ్యాచ్‌కు స్వాగతం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అత్యంత సందడిగా జరిగింది. పీజీడీఎం 2025%-%27 బ్యాచ్‌కు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం సాగింది. అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ వై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తి, నైతికత, అభ్యాసం వంటి గుణాలను అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు. 'ఒక దిశానిర్దేశం లేని నౌకను ఊహించుకోండి, అది ముందుకు వెళ్తుంది, కానీ గమ్యం చేరదు. లక్ష్యం లేకుండా చదివిన విద్య కూడా అంతే' అని చెప్పారు. ఆశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో కేవలం కార్పొరేట్ ఎగ్జిక్యూటివులను తయారు చేయమని, సామాజిక బాధ్యత కలిగిన నాయకులను తీర్చిదిద్దుతామని తెలిపారు. ముఖ్య అతిథి వాణి రాయ్ కే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మారుతున్న ధోరణులు, నిరంతర అభివృద్ధి వంటి అంశాలపై మాట్లాడారు. ఇవే ఆధునిక వృత్తి ప్రపంచంలో విజయం సాధించడానికి ఉత్ప్రేరుకాలుగా నిలుస్తాయన్నారు. కార్యదర్శి అర్జున్ నౌముల మాట్లాడుతూ సాధారణంగా ఆలోచించవద్దన్నారు. సవాళ్లను స్వీకరించాలన్నారు. ఈ క్యాంపస్‌లో గడిపే సమయంలో వృత్తి జీవితానికి పునాది వేసుకోవాలన్నారు. అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పూర్వ విద్యార్థి ఈవై జీడీఎస్ అడ్వాన్స్‌డ్ అనాలిస్ట్ అంజనా మాగిశెట్టి మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే ఎంతో ఓర్పు, సహనం కావాలన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ధైర్యంతో ముందడుగు వేయాలన్నారు. అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వివిధ సంస్థలతో వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంది. ఏ-హబ్ యాక్టివిటీలను డాక్టర్ సవిత (సీఐఓ) పరిచయం చేశారు. టీమ్ పరిచయాన్ని డీన్ డాక్టర్ స్వాతి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్ నౌముల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ : మహ్మద్ అజారుద్దీన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని తెలంగాణణ కాంగ్రెస్ పొలిటకల్ ఎఫైర్స్ కమిటీ మెంబర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. యూసుఫ్‌గూడ మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత సంజయ్ గౌడ్ శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం అజారుద్దీన్ మాట్లాడుతూ నియోజక వర్గంలో కీలక నేతలు మాకు టచ్‌లో ఉన్నారని త్వరలోనే వారంతా కాంగ్రెస్‌లో చేరతారని ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. నియోజక వర్గంలో చాలా మంది తనకు ఫోన్లు చేస్తున్నారని త్వరోలనే బస్తీలు, కాలనీల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు పెట్టి వివిధ పార్టీల నుంచి నేతలను చేర్చుకుంటామని అన్నారు. సంజయ్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే డివిజన్ మొత్తం పాదయాత్ర చేస్తానని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తానని అన్నారు. అఖండ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం



ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ మహ్మద్ అసదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 'కేటీఆర్' సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిగురు సాయిప్రసాద్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కు చెందిన చిగురు సాయిప్రసాద్ యాదవ్ తన అనుచ రులతో కలిసి శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మల్కాజిగి రి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గతం లో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభు త్వం అభివృద్ధి చేసిన విధానాలు నచ్చి, కేటీ ఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై తాను పార్టీ లో చేరినట్లు ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... స్థానిక నాయకత్వానికి మరింత మద్దతుగా గౌతంనగర్ డివిజన్ తో పాటు మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమ ష్టిగా పని చేయాలని సూచించారు. తెలంగా ణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తు న్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివ రిస్తూ ముందుకు వెళ్లాలని కేటీఆర్ పిలు పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ సీనియర్ నేత మేకల రాముయా దవ్, సురేష్, సాయికృష్ణ, జైకృష్ణ, నిఖిల్, కార్తీక్, భాను,జాన్,సంజు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు నాణ్యత మైన కిట్లను అందించారు : కార్పొరేటర్ మాధవరం రోజే దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయంలో వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను స్థానిక నాయకులతో కలిసి సిబ్బందికి కార్పొరేటర్ మాధవరం రోజదేవి రంగా రావు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని వారికి రక్షణ కిట్లను అందజేయడం జరిగిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో కిట్లను చాలా మొత్తంలో నాణ్యతతో కూడిన సామగ్రిని అందజేశామని అన్నారు. ఈసారి మాత్రం కిట్లను చాలావరకు సామాగ్రి తగ్గించి ఇవ్వడం సరికాదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీల్లో ఎలా మోసం చేసిందన్నారు. అదేవిధంగా శానిటేషన్ సిబ్బందికి గత ఏడాది ఇవ్వాల్సిన సామాగ్రి ఇవ్వకపోగా ఇప్పుడు ఇస్తున్న కిట్లలో సామాగ్రి తగ్గించడమే కాకుండా నాణ్యతలేని సామాగ్రి ఇవ్వడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పారిశుద్ధ సిబ్బందికి మూడు సారులు వేతనాలు పెంచారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తీగల కృష్ణారావు, యంజాల యాదగిరి, మురళి, జగదీష్ గౌడ్, రవీందర్ రావు, నరహరి, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఏర్పాట్లు పరిశీలించిన డీసీ సుల్తానా, కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆదివారం మల్కాజిగిరిలో జరగబోయే బోనాల ఉత్స వాలను పురస్కరించుకుని అమ్మవారి ఆల యాల వద్ద ఏర్పాట్లను శనివారం మల్కాజిగి రి సర్కిల్ ఉపకమిషనర్ సుల్తానా, డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తో కలిసి పరిశీలించారు. ఓల్డ్ మల్కాజిగిరిలో ఆలయం సమీపంలోనే డ్రైనేజీ నీరు పొంగి పొర్లటంపై కార్పొరేటర్, వాటర్స్ వర్క్స్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. అదే విధంగా మూడు గుళ్ళు దేవాలయం వద్ద ప్యాచ్ వర్క్ చేయక పోవడంపై అధికారులను నిలదీశా రు. వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ హెచ్ డాక్టర్ కె. మంజు ల, వాటర్స్ వర్క్స్ జిఎం సునీల్, మేనేజర్ తేజస్విని, నవీన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా మంత్రివర్గ స్థాపన వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కృష్ణానగర్‌లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో మంత్రివర్గ స్థాపన వేడుకలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట్ రెడ్డి, పీడియాట్రిషన్ డా. కవిత అగర్వాల్, హైకోర్టు అడ్వకేట్ తులసిరాజ్ గోకుల్, స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ - గైడ్ వింగ్ ప్రమోదిని , అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ - గైడ్ వింగ్ అమరజ్యోతి, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ - స్కౌట్ వింగ్ వెంకట్ తదితరులు హాజరై విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపారు. వేడుకల్లో పాఠశాల ప్రెసిడెంట్ భవానీ శంకర్, చైర్మన్ శిరీష శంకర్, జయంతి వెంకట రామన్, ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి తదితరులు పాల్గొన్నారు. తాజాగా నిర్వహించిన విద్యార్థి ఎన్నికలలో గెలిచిన విద్యార్థులకి పదవులు కేటాయిస్తూ, వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలకు హాజరైన తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# పినాకిని దాశరథి అవార్డులు ప్రదానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాకవి దాశరథి శత జయంతి ని పురస్కరించుకుని పలు సామాజిక అంశాలపై కవిసమ్మే ళ్లనం నిర్వహించారు. అనంతరం 10మంది కవులకు దాశరథి పురస్కారాలను ప్రధానం చేశారు.మిద్దె సురేష్ డాక్టర్ ఆమంచ అంజయ్య డా. బలిజేపల్లి నాగరత్నం ఇప్ప ఉమారాణి నన్నపురాజు విజయశ్రీ డా ఎం ఎస్ కే షా మంత్రి ప్రగడ మార్కండేయులు జీ ఎస్ పార్థ సారథి డా. మెడిశెట్టి వెంకటేశ్వర్లు జెర్రిపోతులకు పురస్కారాలను ప్రధానం చేశారు.పినాకిని సంస్థ అధ్యక్షులు కే.మురళీ మోహన్ రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు.డా. రాధా కుసుమ దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది.

# నారాయణ స్కూల్లో బోనమెత్తిన చిన్నారులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని నారాయణ టెక్నో పాఠశాలలో బోనాల పండుగ ను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ,పోతురాజు వేషాలను ధరించి అందరిని అలరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నప్పటి నుంచి చిన్నారులకు నేర్పించి.. వారిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడం ఎంతో గొప్ప విషయం అని పాఠశాల ఈ చాంప్స్ కోఆర్డినేటర్స్ శ్రీమతి రాధిక పాఠశాల యాజమాన్యాన్ని , విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఏజీఎం బాల పరమేశ్వర్ హై స్కూల్ కోఆర్డినేటర్ ఆజాద్ , ఆర్ఎన్డి మహేశ్వరి , పాఠశాల ప్రిన్సిపాల్ హర్నిత్ కౌర్ , వైస్ ప్రిన్సిపల్ మోహి ఉన్నిసా, పాఠశాల ఏవో దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : కార్పొరేట్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పై హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు కాలనీ వాసులతో కలసి డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమత నగర్ కాలనీ లో ప్రగతి నగర్ వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది కలగకుండా చూడాలని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు, అక్కడ రోడ్డు లలో ఉన్న చెట్లను, అలానే జియో ఫైబర్ వారి స్తంభాలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి



హార్టికల్చర్ డిపార్ట్మెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్ మెన్ శ్రీనివాస మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి జనరల్ మేనేజర్‌ను కలిసిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి మేజర్ న్యూస్: డివిజన్‌లో పలు ప్రాంతాల్లో నీటి సరఫరా సరిగ్గా లే కపోవడంతో స్థానికులు కార్పొరేటర్ సామల హేమ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందిచిన ఆమె వెంటనే మారేడ్‌పల్లిలోని జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిగ్గా పండుగ సమయంలో నీరు ఇవ్వకపోతే ఇబ్బందిగా మారుతుందని తెలిపారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని జనరల్ మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ డీసీపీ వెంకటరమణ

కాప్రా, మేజర్ న్యూస్:ప్రతి మానవుడు వ్యక్తిగత శ్రేయస్సును కోరుతూ సమాజ శ్రేయస్సుకు దేశ శ్రేయస్సుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాయగిరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇన్ వెంకటరమణ పేర్కొన్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ శ్రీ విద్యారణ్య సదనము లో ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ 2025-26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి, ప్రధాన కార్యదర్శి విష్ణుసాయి ప్రసాద్, కోశాధికారి మేకల యాదగిరి, ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకార చేసారు. కార్యక్రమ ఇన్స్టాలేషన్ అధికారి లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 32సి మొదటి డిస్టిక్ గవర్నర్ కల్యం కృష్ణారెడ్డి వ్యవహరించగా, ఇండక్షన్ అధికారిగా డిస్టిక్ 320 సి రెండవ జిల్లా గవర్నర్గా మండ సురేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన శ్రేయస్సును వదిలేసి దేశ స్వాతంత్రానికి కృషి చేసిన కరంచంద్ గాంధీ చేసిన సేవలకు గాను



మహాత్ముడయ్యాడని, రతన్ టాటా లాంటి గొప్ప వ్యక్తులు తన సంపాదనను సమాజ శ్రేయస్సుకు అందించిన వారిని ఆదర్శంగా తీసుకొని లైన్స్ క్లబ్బులు చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరారు.తాజా మాజీ అధ్యక్షురాలు లయన్ రమాదేవి బాధ్యతలను నూతన అధ్యక్షుడు లయన్ జ్యోతిర్మయాచారి కి ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. మానవ జన్మ సార్ధకత విలువల గురించి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి పద్య రూపేన వివరించారు.సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్ అతిథులను సన్మానించడంతోపాటు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్ సి సుజాత, లైనింగ్ గైడ్ విజయ్ కుమార్, హనుమంతరావు,డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ రవికుమార్, మాస్టర్ శర్మని లయన్ శ్రీనివాస్ రెడ్డి కేసరి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్స్ లైన్ కలకొండ బిక్షపతి చారి, మిట్టపల్లి విజయ్ గౌడ్, సీనియర్ డిస్టిక్ లైన్స్ లైన్ నాగన్న, లయన్ మునిరత్నం మాణిక్యరెడ్డి, శ్రీదేవి,రమాదేవి, శేఖర్ రెడ్డి, సునీల్ చారి, కలకొండ మధుసూదన్, పెంటయ్య గౌడ్,మహంకాళి నరసింహ చారి, రెండోది రామాచారి, శ్రీనివాస్ పేరు శ్రీనివాస్ సర్ శేఖర్ రెడ్డి, మూలవర్తి శ్రీనివాస్, మారోజు నరసింహ చారి, సంగమేష్, రేగళ్ల సతీష్ రెడ్డి, నరసింహ చారి, గగన్, శ్రీహరి, ఉపేందర్ రెడ్డి, దుబాయ్ రావు, వెంకటేష్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వానం అందించిన కట్ట మైసమ్మ ఆలయ కమిటీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాల ఉత్సవాలకు రారండి అంటూ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు చిలకలగూడాలోని కట్ట మైసమ్మ ఆలయ నిర్వాహకులు ఆహ్వానం అందజేశారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ, ఈ.ఓ. మహేందర్ గౌడ్‌లు కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్‌లు ఉన్నారు.

## శ్రీ సాయి విద్యాలయం పాఠశాలలో బోనాల ఉత్సవాలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి శ్రీ సాయి విద్యాలయం పాఠశాల ప్రాంగణంలో శనివారం రోజున తెలంగాణ బోనాల పండుగను పురస్కరించుకొని విద్యార్థులు నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు.

## నాగులూరి సాయిబాబాకు బోనాల ఆహ్వానాన్ని అందించిన బీదల బస్తీ కమిటీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబాకు ఆహ్వానం అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ, బీదల బస్తీ విశ్వశాంతి యువజన సంఘం కమిటీ సభ్యులు.

## డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్‌కు సత్కారం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ యూనివర్సిటీలో హైదరాబాద్ డాక్టరేట్ పట్టా పొంది ప్రభుత్వ సిటి జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ అనేక యూనివర్సిటీలలో కళాశాలలో సాహితీ సంస్థలలో కవితలు కథలు సెమినార్లలో పాల్గొని అవార్డులు సత్కారాలు ప్రశంసా పత్రాలు అందుకుంటున్న డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ నేడు త్యాగరాయ గానసభలో జరిగిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన నా తెలంగాణ కోటి రతనాల వీణ అని పలికిన దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకుని సామాజిక అంశంపై జరిగిన కవి సమ్మేళనములో డాక్టర్ ఎలిపి రత్న ప్రసాద్ గారిని సన్మానం చేయడం జరిగింది..

## గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఓటు హక్కు...

# ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తిరుమలగిరిలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో అక్కడ అభ్యసించే విద్యార్థుల చేత ఓటు హక్కు విలువ-ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శనివారంనాడు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ నావి ఆర్ పీఓ పి.సంజీవ్, ఇండియన్ నావి ఎన్. శ్రీనివాస్ తోపాటు గౌతమ్ మోడల్ స్కూల్ డీన్ యాస్మిన్ బేగం, ప్రధానోపాధ్యాయురాలు కల్పన, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మన దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మన ఓటుకు ఉన్న విలువ గురించి, ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రజా ప్రతినిధులు నెరవేర్చాల్సిన బాధ్యతల గురించి యథార్థంగా తెలియజేశారు. ఈ అవగాహన కోసం పాఠశాలలోని తొమ్మిది, పదోతరగతి విద్యార్థులను ఎన్నికల్లో నిలబెట్టి, ఎన్నికైన కేబినెట్ కెప్టెన వైస్ కెప్టెన్ తోపాటు వివిధ పదవుల విద్యార్థులతో తమ బాధ్యతను నిర్వర్తించి చూపారు.



## జిహెచ్ఎంసి కార్మికులకు పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం జిహెచ్ఎంసి కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పారిశుధ్య కార్మికులు ఉంటారు అనడంలో అతి శయోక్తి లేదని అన్నారు. వారు కూడా ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం బాగుంటామని వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఈ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , ఎస్ ఎస్ మానో రెడ్డి, ఎస్ ఆర్ పి వినయకాంత్ , ఎస్ ఎఫ్ వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో డ్రైన్స్ సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ :కాలనీలలో డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పరిధిలో ఉన్న నాగోల్ డివిజన్ లోని విజయ గార్డెన్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరద నీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. చిన్నారులు ,మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నూతన డ్రైన్స్ నిర్మాణం,రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ సమస్యలు స్వయంగా పరిశీలించి కాలనీవాసుల డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,సెక్రటరీ మల్లారెడ్డి, నర్సింహాచారి ,రాజేశ్వర్, సూర్యనారాయణ రెడ్డి,అనంత శర్మ,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బౌలి శ్రీ పైనీర్ ముత్యాలమ్మ ,,,

# తొట్టెల ఊరేగింపు కార్యక్రమం

### పాల్గొన్న ప్రముఖులు



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని దుద్. బౌలి శ్రీ పైనీర్ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి శుక్రవారం చెప్పన్ బోగ్ కార్యక్రమం అనంతరం మహిళల కుంకుమార్చన ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించారు .శనివారం తొట్టెల ఊరేగింపు కసరట నుండి ప్రారంభమై అమ్మవారి దేవాలయం వరకు చేరుకుంది. గోషామహల్ ఏసిపి సుదర్శన్ .భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్తా. అధ్యక్షులు వెంకటాచలం ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహారావు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మహిళల కోసం మరియు బోనాలను తీసుకువచ్చే వారికోసం ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పా టు చేసినట్లు వారు తెలిపారు. సోమవారం పెద్ద ఎత్తున అమ్మవారి ఘట్టాల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు దూద్ బోలి నుండి ప్రారంభమైన ఈ ఘట్టాల ఊరేగింపు మూసాబోలి చార్మినార్ మీదుగా నయా పుల్ లోని ము చ్కింద నదిలోని అమ్మవారి దేవాలయానికి చేరుకుంటుందని వారు తెలిపారు.

## సినీ నటుడు ఫిష్ వెంకట్ మృతి, నివాళి అర్పించిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సినీ నటుడు ఫిష్ వెంకట్ మృతి చాలా బాధకరమని మాజీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఫిష్ వెంకట్ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌లు అడ్డగుట్టలోని వారి నివాసానికి వెళ్లి వెంకట్ పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెంకట్‌మంచి నటుడు అని, అనేక చిత్రాలలో తన నటనతో ప్రేక్షకుల అభిమానం పొందారని అన్నారు. సినీ ఇండస్ట్రీలోని అందరికి నాలుకలా ఉండేవాడని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చూకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# బోనాల వేడుకలకు సర్వం సిద్ధం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ సహారా రోడ్డు లోని పోచమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. శని వారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన మీటింగ్లో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్యం, నేటి సరఫరా, ట్రాఫిక్ నియంత్రణపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కొప్పుల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పరిరక్షణను మహాయజ్ఞంలా చేపట్టాం

## • హైడ్రా కమిషనర్ రంగనాథన్ • రవీంద్రభారతిలో ఘనంగా హైడ్రా వార్షికోత్సవం





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : ప్రకృతి పరిరక్షణతోనే మనందరం ఆరోగ్యకర జీవితాన్ని సాగించగలమని, ప్రకృతి పరిరక్షణను హైడ్రా మహాయజ్ఞంలా చేపట్టిందని అందులో అందరూ భాగస్వామ్యం అయినప్పుడే మరింత ముందుకు తీసుకెళ్లగలమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రాను ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఇండ్ ఫేమ్ విజువల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సామాజిక, పర్యావరణ అంశాలపై నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రవీంద్రభారతిలో శనివారం ఏర్పాటు చేసిన ప్రదర్శనను హైడ్రా కమిషనర్ తిలకించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలలో హైడ్రా కమిషనర్ ప్రసంగించారు. నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెరువులు, పార్కులు, రహదారులు, నాలాలు ఆక్రమణలు కాకుండా కాపాడుతున్నామని చెప్పారు. హైడ్రా ప్రయాణంలో అనేక ఆటంకాలు ఎదురౌతున్నా.. వాటిని ఎదుర్కొని భవిష్యత్ తరాలకు పర్యావరణ ఫలాలు అందించేందుకు హైడ్రా అకుంఠిత దీక్షతో పని చేస్తోందన్నారు. అందరి సహకారంతో ప్రకృతి సంపదను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు. గొలుసుకట్టు చెరువులను పరిరక్షించి భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను నెలకొల్పడమే కాకుండా.. పోలీసు, మున్సిపాలిటీ, ఇరిగేషన్, రెవెన్యూ వివిధ శాఖలకు చెందిన అధికారాలను కూడా ప్రభుత్వం కట్టపెట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ధన్యవాదాలు తెలిపారు. ఆక్రమలను తొలగించడం చాలా కష్టతరమైనదని కొంతమంది స్వార్థపరుల స్వార్థం కోసం అందరం బలి కాకూడదని, ముఖ్యంగా ప్రకృతి విధ్వంసం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హైడ్రా చర్యల వల్ల చిన్న పిల్లల్లో కూడా చెరువు, ఎఫ్‌టీఎల్, బఫర్ ఇలా అన్ని అంశాలపై అవగాహన కలిగిందని తెలిపారు. హైడ్రా వంటి సంస్థ దేశవ్యాప్తంగా ఉన్నప్పుడే ప్రకృతిని కాపాడుకోగలమని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రత్యేకంగా ఒక కథనాన్ని ప్రచురించిందన్నారు. హైడ్రా వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా గర్వంగా ఉందన్నారు . సినీ దర్శకు డు తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల కోసం హైడ్రా పని చేస్తోం దన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన అందరిని ఆలోజింప చేసింది. చెరువుల ఆవశ్యకతను ఒకరు వివరిస్తే.. చెరువులను అనుసంధానం చేసే నాలాల పరిరక్షణ గురించి మరొకరు చాటారు. ప్రకృతి తరతరాలుగా వస్తున్న ఆస్తి.. అది అందరిదీ అని.. భావితరాలకు అందివ్వాల్సిన బాధ్యత ఉంద`ని చిన్నారులు వివరించిన తీరును చూసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముచ్చట పడ్డారు. ప్రకృతిని కాపాడుతున్నహైడ్రాకు మా పూర్తి మద్ధతుఉందని.. ఇందులో మేము కూడా భాగస్వామ్యం అవుతామని అందరిలో అవగాహన కల్పిస్తామని కమిషనర్‌తో విద్యార్థులు చెప్పారు. అనంతరం హైడ్రా వార్షికోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపైన, హైడ్రా కార్యక్రమాలపైన %–%ఇండ్ ఫేమ్ విజువల్ ఆర్ట్స్%–% వ్యవస్థాపకురాలు దాస్యం గీతా భాస్కర్ నిర్వహించిన పలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# చింతల రవికుమార్‌కు ఆత్మీయ సన్మానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగత కొన్నేళ్లుగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్ కాలనీలోని అమ్మ వారి ఆలయం ముందు డ్రైనే జీ సమస్య తలెత్తి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ విషయంపై కాలనీ వాసులు వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన చింతల రవికుమార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే తక్షణమే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్యను బోనాల పండుగ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. దానిలో బాగంగా గత కొన్ని రోజుల క్రితం మా గుంటి జంగయ్యనగర్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంబించడం జరిగిందని, అట్టి పనులు పూర్తి దశలో ఉన్నాయని కాలనీ వాసులు తెలిపారు. ఈ విషయంలో తమకు సహకరించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా కు, వాటర్ వర్క్స్ అధికారి శ్రీనివాస్‌లకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలుపుతు చింతల రవికుమార్, అధికారి శ్రీనివాస్‌లను శాలువాలతో సత్కరించుకున్నట్లు కాలనీ వాసులు తెలిపారు.

# సాయి నామ జపం



దత్తగురు భండార ట్రస్ట్ కర్ణాటక సాయిదత్త నివాస్ సఫిల్ గుడా ఆధ్వర్యంలో సాయి నామ జపంను ఉదయం 6గం.కు ప్రారంభమై సా.6గం.వరకు నిర్వహించారు.ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి,– అంటూ భక్తులు నామజపం చేశారు.పద్మావతి ఇందిరా ఈ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# స్వామి వివేకానంద పార్క్‌లో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## • విశేషంగా పాల్గొని పరీక్షలు చేయించుకున్న కాలనీ వాసులు • సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత : గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో శనివారం డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద పార్క్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కిడ్నీ వ్యాధులు, గుండె, లివర్, షుగర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. సుమారు వంద మందికి పైగా కాలనీ వాసులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో కాలనీ పెద్దలు కృష్ణమూర్తి, నందికొండ రవీందర్‌రెడ్డి, శివ, సాగర్, గిరినేత, అరుణ్, వెంకటేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, బిటి ప్రసాద్, నరసింహారావు, చంద్రశేఖర్, ముత్యాలరెడ్డి జంగారెడ్డి, వెంకట్, మల్లేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం కోరుతు గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అందులో భాగంగా ఇది 250వ ఉచిత వైద్య శిబిరం అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగానే ఉచిత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాలు, పేదలు, అనాధలకు దుస్తులు పంపిణీ, పేద విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్స్ అందజేత, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. సమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహి స్తు మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు.

# ఈవ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హయత్ నగర్, మేజర్ న్యూస్: సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యాన్ని కాపాడేందుకు, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో మన్సూరాబాద్ డివిజన్, ప్రగతి నగర్, ఆదర్శ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనంలో ఈవ్య ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో బీపీ, షుగర్, జనరల్ చెకప్ లతో పాటు వృద్ధులకు అవసరమైన ఆరోగ్య సలహాలు, చికిత్స సూచనలు అందించినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం కోసం శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మల్లికార్జున రావు, సుధీర్ రెడ్డి %d% ఆదర్శ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు వీరారెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, రాంరెడ్డి, సోమిరెడ్డి, బ్రహ్మరెడ్డి, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలలో వరదనీరు మళ్ళింపు చర్యలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శనివారం కురిసిన భారీ వర్షానికి మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్ళలోకి చేరింది. సుభాష్ నగర్ ,సుధా నగర్, క్రియేటివ్ నగర్, దీన్ దయాల్ నగర్ లలో ఇళ్లలోకి వర్షపు నీరు రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆదేశాల తో ఏఈ మధురిమ, బీజేపీ నాయకులు వరద ముంపు ప్రాంతాలలో పర్యటించారు. వారు మాన్ సూన్ సిబ్బందితో కలిసి వరద నీటిని కాలనీల నుంచి బయటకు పంపిచా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివ గౌడ్, జన రల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్‌లో ప్రధాన రహదారుల అభివృద్ధిపై మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష

**- సమీక్షలో పాల్గొన్న జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, అటవీ శాఖల అధికారులు**

**- మంత్రి శ్రీధర్‌బాబును కలిసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపై శుక్రవారం రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తన కార్యాలయంలో హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్, మల్లంపేట్ ఎగ్జిట్ ఔటర్ రింగ్ రోడ్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులపై మంత్రి శ్రీధర్‌బాబు చర్చిం చారు. కొంపల్లి నుండి బహదూర్‌పల్లి, గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5 కి.మీ రోడ్డు ఫారెస్ట్ ఏరియాకి ఆనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబందించిన అనుమతుల గురించి మంత్రి శ్రీధర్ బాబు అటవీ శాఖ అధికారులతో మాట్లాడారు. వీటికి సంబంధించి ఒక ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తిచేసుకుని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించినట్లు సమాచారం. అదే విదంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారిలో స్టీల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్, జోనల్ కమిషనర్ అధికారులతో, తహసీల్దార్ లకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, , మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అనురాగ్ యూనివర్సిటీ 2వ కాన్వొకేషన్ వేడుకలు

అమీర్ పేట,మేజర్ న్యూస్: అనురాగ్ యూనివర్సిటీ ఇటీవల తమ 2వ కాన్వొకేషన్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకలో 2,260 మందికి పైగా విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. యూనివర్సిటీలోని ఏడు ప్రధాన విద్యా సంస్థలకు చెందిన ఇంజినీరింగ్, ఫార్మసీ,మేనేజ్‌మెంట్ విభాగాల విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే యువతను తయారు చేయడంలో అనురాగ్ యూనివర్సిటీ నిబద్ధతను ఇది స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా 10 మంది విద్యార్థులకు సైన్స్, ఇంజినీరింగ్ రంగాలలో వారి విశేష పరిశోధనలకు గుర్తింపుగా డాక్టోరల్ డిగ్రీలు ప్రదానం చేశారు. అలాగే, 75 మందికి పైగా గోల్డ్ మెడల్ సాధించినవారు,ఆయా కోర్సుల్లో అకాడమిక్ టాపర్స్ తమ అసాధారణ ప్రతిభకు సన్మానాలను అందుకున్నారు. 2021 నుండి ఇప్పటివరకు 10,000 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించగా, 2025లోనే 1,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందడం యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ రికార్డును మరింత



బలోపేతం చేసింది. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవడానికి, ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి యూనివర్సిటీ నిరంతరం కృషి చేస్తోందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫ్యాకల్టీ డీన్లు, విద్యా ప్రముఖులు తెలిపారు.

# భక్తిపారవశ్యంతో సాగిన ఉత్సవాలు

## 25 లక్షల మంది భక్తుల దర్శనం -డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణ ప్రజల ఆత్మాభిమానానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ఈ ఏడాది సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం,బల్కంపేట ఎల్లమ్మ ఆలయాలలో అత్యంత వైభవంగా జరిగిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఈ విషయమై ఆమె శనివారం మాట్లాడుతూ బల్కంపేట ఎల్లమ్మను 7 లక్షల మంది,సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని 18 లక్షల మందితో కలిపి మొత్తం 25 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్సవాలు మరింత ఘనంగా జరిగాయని,భక్తుల సంఖ్యే దీనికి నిదర్శనమని తెలిపారు. బోనాల విజయవంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కృషి చేసిందని,ఇందులో భాగంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అన్ని ప్రభుత్వ శాఖలతో నెల రోజుల ముందు నుంచే సమీక్షలు నిర్వహించి తగిన ఏర్పాట్లు చేశామని నీలిమ వివరించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో వృద్ధులు,పిల్లలకు నీటి సరఫరా,కుర్చీలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రభుత్వం బోనాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందని,సుమారు 250 మంది దేవాదాయ శాఖ అధికారులు, 500 మంది జీహెచ్‌ఎంసీ సిబ్బంది,4,000 మంది పోలీసులు,ఇతర శాఖల సిబ్బంది,3,000 మందికి పైగా స్వచ్ఛంద సేవకులతో పకడ్బందీ ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. ఈ ఏడాది జోగినులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నామని,ప్రోటోకాల్ సమస్యలు తలెత్తకుండా ఉచితంగా ప్రసాద పంపిణీ జరిగిందని తెలిపారు. ఉత్సవాల విజయానికి కృషి చేసిన ప్రభుత్వ అధికారులు,స్వచ్ఛంద సంస్థలు,మీడియాకు కోట నీలిమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆహ్వానం



ఇండియన్ అసోసియేషన్, స్విట్జర్లాండ్, సెక్రెటరీ వేదాంతం కిరణ్ మరియు ఎక్జ్యూటివ్ సభ్యులు అవినాష్. డి, , పర్యాటక సాంస్కృతిక మరియు ప్రోహిబిషన్ ఎక్సైజ్, పురాతత్వ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు ని కలిసి, బెర్న్ నగరం స్విట్జరలాండ్ నందు నిర్వాహంచే బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది.: ముషీరాబాద్ మేజర్ న్యూస

# సత్కారం




దేశ భక్తి గీతాల ఫేమ్ గాయని భూదేవికి గానసభలో ఘన సత్కారం జరిగింది. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వీ.హనుమంతరావు బీ.సాయి గోపీనాథ్ రెడ్డి జనార్ధన మూర్తి శ్రీనివాస శర్మ అతిథులుగా హాజరయ్యారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# కాంగ్రెస్‌లో చేరిన యూసుఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ జి.సంజయ్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు, కార్పొరేటర్ గా పనిచేసి ఎన్నో ప్రశంసలు పొందిన సంజయ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఆనందంగా వుందని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కి మంచి ఆదరణ వస్తుందని, పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరడం, చేయబోతుండటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# మత్తుతో చిత్తు కావొద్దు!-గోపరాజు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మత్తు ఏదైనా జీవితాలను చిత్తు చేస్తుందని సమాజసేవకుడు, తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గోపరాజు రవి (బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి)పేర్కొన్నారు. ఇటీవల కల్లు కాంపౌండ్‌ల వల్ల కల్తీ కల్లు ద్వారా పలువురు మరణించడం నగరంలో ఎంతో విషాదాన్ని నింపిందని ఆయన అన్నారు. కల్తీ కల్లుపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని కోరారు. నగరంలో చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్న సామాన్యుడుకు మద్యం వ్యసనం వల్ల జీవితం అంధకారం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. మధ్యం ఆదాయంతోనే ప్రభుత్వాలు న డవడం ఎంతో చేదు వాస్తవం కావడం విడ్డూరంగా ఉందని, ప్రజలు మత్తు అలవాటుగా దూరంగా ఉండాలని కోరారు. ఇటీవల గంజాయి,ఇతర డ్రగ్స్ పట్ల యువత వ్యసన పరులు కావడం ,ప్రతిరోజు పట్టుపడుతున్న డ్రగ్స్,గంజాయి వ్యవహారాలు యువత ఎటుపోతుందనే బాధ సమాజాన్ని తిరోగమనం పట్టిస్తుందన్నారు. ఏది ఏమైనా ప్రజలు మత్తుకు దూరంగా ఉండాలని, ప్రభుత్వాలు పూర్తిగా మద్యాన్ని ప్రజలకు దూరం చేయాల్సిన సాంఘిక ఆదర్శాన్ని పాటించాలని గోపరాజురవి కోరారు.

# కార్పొరేటర్ పావనికి సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్,నేతాజీ నగర్ బస్తీలో ఎన్నో ఏళ్లుగా వున్న రోడ్డు సమస్యను పరిష్కరించి బస్తీలో నూతన సి సి రోడ్డు వేయించడంలో ప్రత్యేక చర్యలు తిసుకున్న గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ నేతాజీ నగర్ బస్తి వాసులు కృతజ్ఞతలు తెలియచేస్తూ సన్మానించారు. ప్రతి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే దాన్ని పర్శికరించే కార్పొరేటర్ గారు మా గాంధీనగర్ లో వుండడం మా అదృష్టంగా భావిస్తున్నామని బస్తి వాసులు అన్నారు. డివిజన్ లోని అన్ని బస్తీలను అభివృద్ధి పరిచి సమస్యరహిత డివిజన్ ను రూపొందించడానికి అనునిత్యం కృషి చేస్తానని కార్పటర్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,ఆనంద్ రావు, హనుమంతు, ప్రశాంత్ బస్తి వాసులు ఆనంద్ యాదవ్ యాదగిరి,కుమార్, నాగరాజు, రాజ్ కుమార్, శ్రీకాంత్ మంగమ్మ, సువర్ణ, రత్న,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పణ







జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆషాడ బోనాల పండుగ సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని శ్రీమహంకాళి అమ్మవారికి పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య , ప్రధాన కార్యదర్శి రెగొండ ముకుందం, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బాలాజీనగర్‌లోని శ్రీశివ భక్త మార్కండేయస్వామి ఆలయం నుంచి మేళ తాళాలతో పద్మశాలి సంఘం పెద్దలు, కుటంబసభ్యులు అందరు కలిసి మార్కెట్‌రోడ్ నుంచి మహంకాళి ఆలయం వరకు ఉరేగింపుగా వెళ్లి గుడి చుట్టు ప్రదక్షణలు చేసి సంఘం ప్రతినిధుల చేతులమీదుగా అమ్మవారికి సారె సమర్పించారు. పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, చీర,పూలు, పలురకాల పడ్లుతో సారెను సమర్పించిననంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చే శారు. అమ్మవారి సారెను ఆలయ కమిటి చైర్మన్ కారింగుల రాజుగౌడ్, సలహదారులు కారింగుల శంకర్‌గౌడ్‌కు అందజేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు పాము బుచ్చయ్య మాట్లాడుతూ...బొనాల జాతరను పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి యేటా అమ్మవారికి సారె సమర్పించడం జరుగుతుందన్నారు. తాను అధ్యక్షులుగా ఉన్నసమయంలో అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశం సస్యశ్యామలంగా ఉండి పాడిపంటలతో అభివృద్ది చెందేందుకు అషాడ సారెను అమ్మవారికి సమర్పించామని పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రెగోటి సురేష్, ఉపాధ్యక్షులు సుంచు సిద్దిరాములు, పాము భాస్కర్, ఎస్ మార్కండేయ, కోశాధికారి ఎల్ల శివ రాములు,సహయ కోశాధికారి కందకట్ల శ్రీనివాస్ సహయ కార్యదర్శులు వీరబత్తిని నర్శింహులు, కోమటిశాలి కృష్ణ, ఆర్గనైజర్ చిరుమల్ల నర్శింహులు, ప్రచార సహయ కార్యదర్శి బొమ్మ రమేష్ , రమేష్, వంగ బాలాజీ, డాక్టర్ శ్రీనివాస్, బిజ్జ సత్యనారయణ, బొద్దుల జయరాజ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## కేతావత్ చందు హత్య కేసును ఛేధించిన టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ జోన్-మలక్‌పేట్ పోలీసులు.... ఇద్దరు నిందితుల అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో సంచలనం సృష్టించిన కేతావత్ చందు హత్య కేసును టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ జోన్,మలక్‌పేట్ పోలీసులు ఛేధించి,ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేసులో మొత్తం ఆరుగురు నిందితులు పాల్గొనగా, వారిలో నలుగురు పరారీలో ఉన్నట్లు,వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.చైతన్యకుమార్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు,మలక్‌పేట్ ఏ.సి.పి. కె.సుబ్బరామిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ పి. నరేష్,డి.ఐ. జయశంకర్‌తోపాటు జోన్ టీమ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం క్షమించరాని నేరం

**అట్టివారిపై కాలనీల అసోసియేషన్‌లు చర్యలు చేపట్టాలి**

**లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఎస్బిహెచ్ వెంచర్ 3 లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాలనీ సభ్యులతో కలిసి శనివారం పర్యవేక్షించారు.రోడ్ నెంబర్ 1,2,3,4,5లో సుమారు ?72 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రోడ్ నెంబర్ 1,2 ఇప్పటికే పూర్తి కాగా, రోడ్ నెంబర్ 3, 4, 5 పనులు మరో రెండు మూడు రోజుల్లో పూర్తవుతాయని కార్పొరేటర్ తెలిపారు. కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి అధికారులతో ఎస్టిమేషన్ తయారు చేయించి, పనులకు అనుమతులు తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కాలనీ లలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం క్షమించరాని నేరమని, అట్టివారిపై కాలనీ అసోసియేషన్ సభ్యులు బాధ్యత తీసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బాలచందర్ గౌడ్, సభ్యులు వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీలకు కులగణన నివేదిక ఎంతో ఉపయోగకరం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక బీసీల స్థితిగతులను ప్రతిబింబిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచితే మరింత పారదర్శకత ఉంటుందని స్పష్టం చేశారు.ప్రస్తుతానికి రాష్ట్రంలోని బీసీ వర్గాల తాలూకు ఖచ్చితమైన గణాంకాలు లేవని, కులాల వారీగా గ్రేడింగ్ చేస్తే ఎవరికెంత ప్రాధాన్యం ఇవ్వాలి అన్నది తేల్చవచ్చని చెప్పారు. ఇదే సమయంలో కోర్టుల్లో కొనసాగుతున్న 42 శాతం రిజర్వేషన్ల కేసులో కూడా ఈ నివేదిక ఎంతో కీలక ఆధారంగా నిలుస్తుందని తెలిపారు.నివేదికలో ప్రతిబింబించిన అంశాలను బీసీ కమిషన్ సద్వినియోగం చేసుకుని, బీసీలకు సరైన న్యాయం జరిగేలా అనేక నిర్ణయాలను తీసుకోవచ్చని అన్నారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో కులగణన నివేదిక కీలకమైందని, ప్రతి కులానికి చెందిన ప్రజల ఆర్థిక, సామాజిక, విద్యా స్థితిగతులను లోతుగా విశ్లేషించడమే బీసీ కమిషన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు.కులగణన పూర్తయిన తరువాత నిజమైన వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి తగిన విధంగా అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని సాధించవచ్చని, ఈ దిశగా బీసీ కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి నివేదిక అందిన తరువాతనే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోర్టుల్లో నిలవాలంటే, సరైన గణాంకాల ఆధారాలు అవసరమని, ఈ నివేదిక ఆ అవసరాన్ని తీరుస్తుందని జి. నిరంజన్ పేర్కొన్నారు. ప్రజలకు ఈ నివేదికను అందుబాటులో ఉంచితే, బీసీ వర్గాలు తమ స్థితిగతులను తెలుసుకొని మరింత అభివృద్ధి కోసం కృషి చేయగలవని తెలిపారు

# దూలపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



కొంపల్లి, మేజర్‌న్యూస్ః పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని దూలపల్లి చెరువులో శనివారం గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం సుమారు 50 నుంచి 60 ఏళ్ల వయస్సు గల మహిళ దూలపల్లిలోని చెరువులో శవమై తేలిందని, మృతురాలు ఆకుపచ్చ రంగు చీర, ఎరుపు రంగు జాకెట్ ధరించి, కుడి చెయ్యిపై బాలయ్య అనే పచ్చబొట్టు, కొన్ని గుర్తులు గల పచ్చబొట్లు ఉన్నాయని తెలిపారు. ఎడమ చేతిపై కూడా పచ్చబొట్టు ఉందని, వెంట్రుకలు తెలుపు రంగులో ఉండి బోడ నెత్తి కలిగి ఉందన్నారు. మహిళ చెరువులో పడి సుమారు మూడు నుంచి నాలుగు రోజుల మధ్యలో ఉండవచ్చని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలిని ఎవరైనా గుర్తిస్తే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించి వివరాలు అందించాలని, ఫోన్ నెంబర్లు 9490617229, 8209262643 లకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# పంచశీల స్కూల్ ఘనంగా బోనాల ఉత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట చిత్తారమ్మ నగర్ లోని పంచశీల స్కూల్లో శనివారం బోనాల ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు తయారుచేసి డప్పుల దరువులతో, పోతురాజుల విన్యాసాలతో, చిత్తరమ్మ తల్లికి బోనాలను మొక్కులుగా సమర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గ చంపపేట్ డివిజన్ ఉదయ నగర్ కాలనీ ముంపు ప్రాంతం లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలు పొంగకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అని నాలా కబ్జాలు వెంటనే తొలగించాలని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. నాలాలకు ఉన్న ఆటంకాలన్నీ తొలగితే చాలా వరకు ముంపు సమస్య తలెత్తదన్నారు. వర్షాల వేళ ఉదయ్ నగర్ కాలనీ నాలా, ముంపు ఉన్న ప్రాంతాన్ని వంగ మధుసూదన్ రెడ్డి గారు పరిశీలించారు. నాలా ఆక్రమణలను ప్రత్యక్షంగా చూసి వెంటనే తొలగించడానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రతాప్, టి.పి.ఎస్ అర్చన, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బిజెపి చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, ఉదయ్ నగర్ కాలనీ సభ్యులు జనార్ధన్ రెడ్డి, విశ్వం, వేణు చారి, సుధాకర్ రెడ్డి, నరసింహ, రాజ వర్ధన్ రెడ్డి, ఎం.ఆర్.అర్ కాలనీ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, భూపతి రెడ్డి, రాఘవేంద్రరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్హత లేదు

● అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే సహించం ● అరవింద్ కేజ్రీవాల్ పై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం ● ఓటుకు నోటు కుంభకోణంలో పట్టుబడ్డ విషయం మరువద్దు ● సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవి, క్షమించరానివి ● తక్షణమే క్షమాపణ చెప్పాలి లేకుంటే చలో సీఎం రేవంత్ రెడ్డి ఘర్ కార్యక్రమం ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల ఢిల్లీలో జరిగిన విలేఖరుల సమావేశంలో "సినిమాలో విలన్ మొదట చనిపోడు. మీరు సినిమాలు చూస్తారా? ఢిల్లీలో, అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో చాలా కాలం తర్వాత అరెస్టు చేయబడ్డాడు," అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించాడం తీవ్ర అభ్యంతరకరం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నేర చరిత్ర ఉన్న రేవంత్ కు అరవింద్ కేజ్రీవాల్ ని విమర్శించే హక్కు లేదని అన్నారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. భూకుంభకోణాలతో పాటు ఓటుకు నోటు కుంభకోణంలో రేవంత్ రెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని ఆయన గుర్తు చేశారు. విలన్‌లుగా చిత్రీకరించడానికి ముందు సీఎం రేవంత్ రెడ్డి తానేంటో తెలుసుకోవాలని అన్నారు. నాణ్యమైన ఉచిత విద్యుత్, నీటి సరఫరా, ఆరోగ్యం మరియు విద్యను అందించడానికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తిగా పేరొందిన ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే సహించేదిలేదని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన మగడు అరవింద్ కేజ్రీవాల్ ఒక్కడేనని, అందుకే కేంద్ర బీజేపీ ప్రభుత్వం మద్యం కుంభకోణంలో ఇరికించి, రాజకీయాల్లో లేకుండా ప్రయత్నిస్తుందని తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ పెట్టిన మద్యం కుంభకోణం మచ్చ మాత్రమేనని, అది తుడ్చుకుపోతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవి, తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేకుంటే "చలో సీఎం రేవంత్ రెడ్డి ఘర్" ముట్టడి కార్యక్రమం చేపడుతామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ.. కేజ్రీవాల్ ను నీచ రాజకీయాల్లోకి లాగితే ఉరుకెనేదిలేదని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి తన అసమర్ధతతో తెలంగాణ రాష్ట్రం దివాళా తీసిందని చెప్పుకోవడంతప్ప రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చవని అని అయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆప్ నేతలు ఎంఏ. మజీద్, విజయ్ మల్లంగి, సుధారాణి, డా. లక్ష్య నాయుడు, జావీద్ షరీఫ్, బాబూలాల్ పవర్, లియాఖత్ ఖాన్, షాబాజ్, అజీమ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు ప్రారంభం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా భాషా, తెలంగాణ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మరియు సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ(శాప్) సంయుక్త ఆధ్వర్యములో ఉచితంగా 5 వ బ్యాచ్ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ వెల్లడించారు. యువత ఫోటోగ్రఫీ నేర్చుకొని, ఉపాధికోసం వృత్తిగా స్వీకరించడానికి ఉత్సాహంగా ఉన్నట్లయితే, వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందవచ్చునని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించే ఈ ఆరు నెలల (ఆఫ్ లైన్ ) ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి ఫోటోగ్రఫీ అభిరుచి గలవారు లేదా వృత్తిగా స్వీకరించేవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ సందర్బంగా హైదరాబాద్, హిమాయత్ నగర్, సిగ్మా కార్యాలయంలో శనివారం " 5 వ బ్యాచు" ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు వాల్ పోస్టర్ ను అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ తో కలిసి భాష , సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రచార గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ యువత ప్రాథమిక ఫోటోగ్రఫీ తోపాటు వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫాషన్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, అధునాతన సాంకేతికతలు, కంపొజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్ లలో కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్స్ ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ మరియు గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్‌గా ఎదిగి, వృత్తిగా స్వీకరించేవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గత నాలుగు బ్యాచ్ లలో దాదాపు 1600 మంది కి పైగా యువత విజయవంతంగా ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు అభ్యసించారని అన్నారు. ఈ 5 వ బ్యాచ్ ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు 05 ఆగస్టు, 2025 వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభమౌతాయని, ఆసక్తి కల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నంబర్లలో ( 8008021075 - 7095692175 ) ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల లోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని,ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునే వారు ఇక్కడ ఇచ్చిన లింక్ ద్వారా చేసుకోవచ్చునున్ . https://sapindia.org/diploma-course ఆఖరు తేదీ 31 జులై , 2025 అని ఎం.సి.శేఖర్ వెల్లడించారు.

# బీఆర్ఎస్ నేత మాగంటి సునీతని మర్యాదపూర్వకంగా కలుసిన జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత ని ఆదివారం యూసఫ్ గూడాలోని క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ (జేసీఎఫ్ ) సభ్యులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫోరమ్ సభ్యులు సునీత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి, బీఆర్ఎస్ పార్టీకి అన్ని వేళలా మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ విద్యసాగర్, బిషప్ యేసురాజు, బిషప్ ప్రేమ్ సాగర్, రాకేష్ క్రిస్టోఫర్ పలువురు ఫోరమ్ పాస్టర్లు పాల్గొన్నారు.



# హెల్మెట్.. ప్రాణాలే కాదు ఇంకా చాలా కాపాడుతుంది!

● రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి విరిగిన దవడ ఎముక,

● హెల్మెట్ పెట్టుకుని ఉంటే అలా జరిగేది కాదు,

● ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యుల వెల్లడి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎవరైనా సరే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసుల నుంచి ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. అయినా చాలామంది ఈ విషయాన్ని విస్మరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు పలు రకాల సమస్యలు తలెత్తుతాయి. చాలా సందర్భాల్లో తలకు తీవ్ర గాయాలవుతాయి. అప్పుడు ప్రధానంగా లోపలున్న మెదడు దెబ్బతింటుంది. మెదడులో అంతర్గత రక్తస్రావం లేదా కొన్నిసార్లు మరింత తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. మరికొన్ని సందర్భాలలో వేరే గాయాలు అవుతాయి. ఇలాగే నగరంలోని ఒక వ్యక్తికి సంబంధించిన కేసు వివరాలను నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎంవీఎన్ సురేష్ తెలిపారు. 'నగరంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడు హెల్మెట్ పెట్టుకోలేదు. దానివల్ల అతడి దవడ ఎముక విరిగిపోయింది. పూర్తిస్థాయి హెల్మెట్ పెట్టుకుని ఉంటే అతడికి ముఖం మీద గానీ, తలకు గానీ ఎలాంటి గాయాలూ అయ్యేవి కావు. కానీ పెట్టుకోకుండా నిర్లక్ష్యంగా వాహనం నడపడం, ప్రమాదానికి గురికావడంతో అతడి దవడ ఎముక విరిగిపోయింది. అలాంటి పరిస్థితుల్లో ఆస్పత్రికి రావడంతో అతడికి అత్యవసరమైన పరీక్షలన్నీ చేసిన తర్వాత..శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. అయితే చేతులు, కాళ్ల ఎముకలు విరిగితే మామూలు కట్టు కట్టడం లేదా శస్త్రచికిత్స చేస్తే సరిపోతుంది. కానీ, దవడ ఎముక వల్ల అలా చేయడం కుదరదు. పైగా, దవడ ఎముక పైకి.. కిందకి కదలాల్సి ఉంటుంది. అందువల్ల ప్లాస్టిక్ సర్జన్ ఈ శస్త్రచికిత్సను చేపట్టి విజయవంతంగా పూర్తిచేశారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపితే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. ముఖం మీద అయ్యే గాయాలు చాలా సున్నితంగా ఉంటాయి. కొన్నిసందర్భాలలో తలకు గాయాలు అవ్వడం వల్ల అంతర్గత రక్తస్రావం సంభవించి, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. మెదడు గాయపడితే దాన్ని సాధారణ స్థితికి తీసుకురావడ చాలా కష్టం అవుతుంది. రోడ్డు ప్రమాదాల్లో కింద పడేటప్పుడు వేగంగా పడతారు. అప్పుడు తల రోడ్డు లాంటి గట్టి ప్రదేశాలకు తగులుతుంది. దాంతో గాయతీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీన్ని నివారించాంటే తలకు పూర్తి రక్షణ కల్పించేలా మంచి నాణ్యమైన హెల్మెట్‌ను ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ధరించాలి. అది మాత్రమే తలకు, మెదడుకు, ముఖానికి పూర్తి రక్షణ కల్పించగలదు. అది చాలా రకాల ప్రమాదాలను నివారిస్తుంది" అని డాక్టర్ ఎంవీఎన్ సురేష్ సూచించారు.

# ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సాంస్కృతిక కళాబృందం



కందుకూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ప్రచారం నిర్వహిస్తుంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్,డీ.పీ.ఆర్.వోల ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని సామనర్సింహారెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను రూపొందించి, ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. డీఆర్‌డీఏ పీ.డి, ఏపీడి, డీపీఎం, ఎంపీయం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సారథి కళాకారులు కార్యక్రమంలో అన్నెమల్లె అనిల్ కుమార్, జె.యాదయ్య, విద్యానంద చారీ, శ్రీనివాస్ రాజు, మంద మోహన్, అంజిబాబు, నిఖిలేశ్వర్, షేక్ బాలాజీ, ప్రాన్సిస్,స్పర్జన్, రాజు, శివరాల కృష్ణ, మల్లంపల్లి రాజు, వసంత లక్ష్మీ, అమూల్య, మౌనిక, నాగలక్ష్మీ,స్వర్ణ, సంధ్య, కరుణ, సునీత,సత్యవాణి, జ్యోత్స్న, దీక్షిత, కళాకారులు పాల్గొన్నారు.

# నిరంతర అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

### గీతం 16వ స్నాతకోత్సవంలో నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్, 2002 మందికి పట్టాల ప్రదానం %-% 32 మందికి బంగారు పతకాలు %-% వంద మందికి పీహెచ్ డీలు డాక్టర్ బి.వెంకట్రామన్, అరుణాచలం మురుగనాథం, ఆర్.వెంకటేశ్వరరావులకు గౌరవ డాక్టరేట్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, తద్వారా యువతకు దానిపై పట్టు సాధించే వీలుకలుగుతుందని నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్ ఉద్బోధించారు. హైదరాబాద్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, అభివృద్ధి చెందు తున్న సాంకేతికతలను స్వీకరించాలని, వేగంగా మారుతున్న వాతావరణానికి అనుగుణంగా మార్పులను అర్థం చేసుకుంటూ, అభివృద్ధి పథంలో సాగే మనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రపంచంలో మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం లేదని, ప్రభావవంతమైన నాయకత్వం, బృంద కృషికి భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి, ప్రేరణ, సంబంధాల నిర్వహణ నేటి యువతలో కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, స్నాతకోత్తర పట్టాలను స్వీకరిస్తున్న వారంతా ఉన్నత లక్ష్యాలతో తమ కలలను నిజం చేసుకోవాలని, అదే సమయంలో సమాజానికి తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.అధునాతన ధోరణులను అర్థం చేసుకోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ, సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ దృష్టి అనువాద పరిశోధన, అంతర్ విభాగ (ఇంటర్ డిసిప్లినరీ) అభ్యాసంపై ఉందని తెలిపారు.హైదరాబాదు ప్రాంగణంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ విభాగాల నుంచి దాదాపు 2,002 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయగా, వీరిలో 1,638 మంది యూజీ, 264 మంది పీజీ విద్యార్థులు ఉన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా పెద్ద సంఖ్యలో 100 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. ఈ స్నాతకోత్సవంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 32 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. సమాజ పురోగతికి, నైతికతపై రాజీపడకుండా దేశ పురోగతికి కట్టుబడి ఉంటామని పట్టభద్రులు ప్రతిజ్ఞ చేశారు. శాస్త్ర, సాంకేతికత, ఆవిష్కరణ, సామాజిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేసిన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ముగ్గురు విశిష్ట వ్యక్తులకు గీతం గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేసింది. కల్పకంలోని ఇందిరా గాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీసీఏఆర్) పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, భారతదేశ రక్షణ, అంతరిక్ష సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో అణు ఇంజనీరింగ్, విధ్వంసక రహిత మూల్యాంకనంలో తన మార్గదర్శక కృషికి గాను డాక్టర్ ఆఫ్ సైన్స్ (డీ.ఎస్సీ)ని అందుకున్నారు. ప్రఖ్యాత సామాజిక వ్యవస్థాపకుడు, తక్కువ ఖర్చుతో కూడిన శానిటరీ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కనుగొన్న ప్యాడ్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన అరుణాచలం మురుగనాథంకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ప్రదానం చేశారు. భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో మార్గదర్శక శక్తిగా నిలిచి, గ్రామీణ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఆర్.వీ.ఆర్.గా పేరొందిన ఆర్.వెంకటేశ్వరరావును డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ఇచ్చి సత్కరించారు. గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ, గీతం అదనపు ఉప కులపతులు ప్రొఫెసర్ వై.గౌతంరావు, ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, పాలక మండలి సభ్యులు, కేఎస్ పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ తదితరులు పట్టభద్రులవుతున్న విద్యార్థులను అభినందించారు. అధిక శాతం మంది విద్యార్థులు అటు ప్రాంగణ నియామకాలలో రాణించి అత్యున్నత వేతనాలు అందుకోవడమే గాక, గీతం నుంచి బంగారు పతకాలు, స్నాతకోత్తర పట్టాలను స్వీకరించడంతో, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

## నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- సీసీ కెమెరాల ఏర్పాటుకు 50వేల రూపాయలు శెట్టి ఎల్లయ్య విరాళం
- మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి
- తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్




తలకొండపల్లి, మేజర్న్యూస్ : నేరాలను అరికట్టడంలో సీసీ కెమరాల పాత్ర ఎంతో ఉంటుందని, మండలంలో ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తలకొండపల్లి ఎస్సై ఏశ్రీకాంత్ అన్నారు. మండల పరిదిలోని గట్టిప్పల పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటు కోందరు దాతలు ముందుకు వచ్చి సీసీ కెమరాల ఏర్పాటుకు విరాళాలు అందజేశారు. గట్టిప్పలపల్లి గ్రామం ఎల్లప్పుడు నిఘా వ్యవస్థలో ఉండేందుకు తన వంతు సహాయంగా గ్రామానికి చెందిన శెట్టి ఎల్లయ్య 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. గ్రామ అభివృద్ధి కోర్కై తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా సూరిశెట్టి సురేష్ తండ్రి సూరిశెట్టి సింహాయ్య 11వేల రూపాయలు, వీరబ్రహ్మం శ్రీనివాసు తండ్రి ప్రభాకర్ 10వేల రూపాయలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళంగా అందజేశారు. సీసీ కెమరాల ఏర్పాటుకు దాతలు అందజేసిన 71వేల రూపాయల విరాళాలలను మొకురాల అశోక్ గౌడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నేరాలను అరికట్టడంలోను, నేరస్థులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నుకుంట్ల చంద్రశేఖర్, దుబ్బ విజయ్, నవీన్, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# ఏడు రూపాయల యాబై పైసలు చెల్లించడం అన్యాయం

### ఆర్టీసీ హమాలి కార్మికుల పొట్టగొడితే సహించం ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలలో కార్గో సర్వీసులు నిర్వహిస్తున్న ఆర్టీసీ పోర్టర్స్ కు బస్తా ఒకటికి పదిహేను రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం ఏడు రూపాయల 50 పైసలు మాత్రమే చెల్లించటం తీవ్ర అన్యాయం అని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని తీవ్రంగా విమర్శించారు.నేడు ఎంజీబీఎస్ లో టి ఎస్ ఆర్ టి సి లైసెన్సుడ్ పోటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు జి దాసు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎం నరసింహ మాట్లాడుతూ .. గతంలో ఆర్టీసీ కార్మికుల హమాలీ చార్జీలు బస్తా ఒకటి కి పది రూపాయలు ఉండగా 2023లో దాన్ని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ సమ్మె సందర్భంగా కార్మికులపై కక్ష సాధించే నెపంతో ఐదు రూపాయలకు తగ్గించటం జరిగిందని. అనంతరం కార్మికులు పోరాటాలు నిర్వహించగా ఏడు రూపాయల 30 పైసలకు పెంచి మేము రేట్లు పెంచామని చెప్పటం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు ప్రస్తుత ధరల ప్రకారం ఇప్పుడు రూ.15 గా నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు.ఆర్టీసీ హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని అనేక పర్యాయాలు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఆర్టీసీ యాజమాన్యం కార్గో సర్వీస్ అధికారులు మొద్దు నిద్రను ప్రదర్శిస్తున్నరని వారు అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం మేల్కొని కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని కార్గో సర్వీసులను నిలిపివేసి ధర్నాలు ఆందోళనలు నిర్వహించాల్సి వస్తున్నదని వారు హెచ్చరించారు.హమాలీ కార్మికులకు ఆర్టీసీలో బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ లాంటి కార్మిక చట్టాలను హమాలీలకు ఆర్టీసీ యాజమాన్యం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి కాసిం, యూనియన్ నాయకులు మారుతి, కొండయ్య, బాలరాజ్, గోపాల్, జంగయ్య, నాగేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# లారీతో తొక్కిస్తానని..!

### బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

షాద్నగర్, మేజర్న్యూస్ : నేను ఇరవై ఏళ్ళుగా ఇదే పని చేస్తున్నా.. నువ్వు నా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించిన వ్యక్తితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేయాలని బాధితుడు కొందుర్గు పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో ఈ నెల 12న చెట్లను నరికి లారీలో నింపి ఉంచారనే సమాచారంతో బాధితుడైన ఓ పత్రికకు చెందిన పాత్రికేయుడు బైరమోని మహేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే లారీ ఏపి29టిబి 1890 నెంబరు గల లారీలో చెట్లను నరికి లోడ్ చేస్తున్న దృశ్యం కంటపడింది. వెంటనే తన కెమెరాలో ఆ దృశ్యాన్ని బందించిన బాధితుడు సదరు లారీ డ్రైవర్ను చెట్లను నరకడానికి ఏవైనా అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా అతను లేవని సమాదానం ఇచ్చాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బాధితుడు మహేశ్ ఆటవీశాఖ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అయితే ఆమన్ గల్ డివిజన్కు చెందిన ఆటవీశాఖ అధికారి తాను సంఘటనా స్థలం వద్దకు రావడానికి కొంత సమయం పడుతుందని అంతవరకు పాత్రికేయుడైన మహేశ్ను అక్కడే ఉండమని తెలపగా అతను అధికారుల రాకకోసం వేచి చూస్తున్నాడు. ఆ సమయంలో సదరు లారీ యజమానితో పాటు అతని సోదరుడు ఫోన్ చేసి లారీని వదలక పోతే అంతుచూస్తామని బెదిరించారని, 20 ఏళ్లుగా ఇదే వ్యాపారం చేస్తున్నాం.. నువ్వు మా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించారని, వారి నుండి తనకు ప్రాణహాని ఉందని బాధితుడు కొందుర్గు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశాడు. అయితే బాధితుడి ఫిర్యాదును పోలీసులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం వెనక ఆంతర్యమేమిటని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయమై మేజర్న్యూస్ ప్రతినిధి కొందుర్గు ఎస్ఐని వివరణ కోరే ప్రయత్నం చేయగా ఫోన్లో అందుబాటులోనికి రాలేదు. అసలు అక్కడ చెట్లు నరకడానికి అనుమతులు ఉన్నాయా..? లారీలో వాటిని తరలించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. సమాచారం అందుకున్న అధికారులు సదరు లారీ విషయంలో తీసుకున్న చర్యలు ఏంటి అనే పలు విషయాలు ప్రశ్నార్ధకంగా మిగిలిపోయాయి.